Registered No. HSE/49. [Price : Rs.**3-00** Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 9 AMARAVATI, FRIDAY, APRIL 6, 2018.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 6th April 2018.

## L. A. BILL No. 9 of 2018

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION ACT, 1968.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth year of the Republic of India, as follows:-

**1.** (1). This Act may be called the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Act, 2018. *Short title and commencement*

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968 (hereinafter referred to as the principal Act), section 15AA shall be omitted. *Omission of section 15AA. Act No.23 of 1968.*

**3.** In the principal Act, in section 15B, after the proviso, the following proviso shall be added, namely,- *Amendment of section 15B.*

Central Act 102 of 1956.

"Provided further that the rendering of one year service as senior resident in Public Sector Hospitals shall not be applicable to those persons possessing Post Graduate qualification granted by the Universities or Institutions situated in foreign countries and recognized under section 12 or section 13 of the Indian Medical Council Act, 1956.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968, was amended by Act No. 10 of 2013, making mandatory for the candidates (MBBS/PG (Degree or Diploma)/ Super Speciality) to complete the rural medical service/Senior resident in the Hospitals run by Government for one (1) year, before getting registered with the Andhra Pradesh Medical Council for the purpose of providing medical services to the Public residing in the rural areas.

Subsequently, it is found that the "Compulsory one Year residency" has not served the purpose but reserving seats in Post Graduate courses for tribal service, rural and urban service may incentivise the MBBS graduates to work in those areas. The shortage of MBBS qualified Doctors can be overcome by having more medical colleges in the State.

Further, the condition of rendering one year service as Senior Resident capacity in the State may be dispensed with to those persons having obtained the recognized foreign medical qualifications and rendered service in those countries, to enable them to extend specialist services in the State and to overcome the shortage of qualified post graduates.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Medical Practitioners Registration Act, 1968 suitably.

This Bill seeks to give effect to the above decision.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2018, ఏప్రిల్ 6వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018లోని 9వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్ ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

15ఏఏ పరిచ్ఛేదమును వదలివేయుట.
1968లోని 23వ చట్టము.

2. (ఇందు ఇటుమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968లోని 15ఏఏ పరిచ్ఛేదమును వదలివేయవలెను.

15బీ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 15బీ పరిచ్ఛేదములో గల వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

1956లోని 102వ కేంద్ర చట్టము.

"అంతేకాక, పబ్లికురంగ ఆసుపత్రులలో సీనియరు రెసిడెంటుగా ఒక సంవత్సరము సర్వీసు చేయాలనే నిబంధన, విశ్వవిద్యాలయములచే లేదా విదేశములలో గల సంస్థలచే మంజూరు చేయబడిన మరియు భారతీయ వైద్య కౌన్సిలు చట్టము, 1956 యొక్క 12వ పరిచ్ఛేదము లేదా 13వ పరిచ్ఛేదము క్రింద గుర్తించబడిన పోస్టు గ్రాడ్యుయేటు అర్హత కలిగిన వ్యక్తులకు వర్తించరాదు.".

## ఉద్దేశాలు – కారణాలు

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సేవలు సమకూర్చేందుకు (ఎమ్‌బీబీఎస్/పీజీ (డిగ్రీ లేదా డిప్లమా)/సూపర్ స్పెషాలిటీ) అభ్యర్థులు, ఆంధ్రప్రదేశ్ వైద్య కౌన్సిలులో రిజిస్టరయ్యేందుకు గాను ముందుగా గ్రామీణ వైద్యసేవ / సీనియరు రెసిడెంటుగా ఒక (1) సంవత్సరం పాటు పనిచేయాలనే నిబంధనచేయడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968ని 2013లోని 10వ చట్టము ద్వారా సవరించడం జరిగింది.

“ఒక సంవత్సరం రెసిడెన్సీ తప్పనిసరి” అనే నిబంధన ఆశించిన ఫలితాన్ని ఇవ్వడంలేదని దరిమిలా కనుగొనడం జరిగింది. అయితే, పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులలో సీట్లు రిజర్వుచేయడానికి, గిరిజన సేవ, గ్రామీణ మరియు పట్టణ సేవ ఎమ్‌బీబీఎస్ గ్రాడ్యుయేటులు ఆయా ప్రాంతాలలో పనిచేయుట ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాష్ట్రంలో మరికొన్ని వైద్య కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎమ్‌బీబీఎస్ అర్హత కలిగిన డాక్టర్ల లోటును తీర్చుకోడానికి వీలుకాగలదు.

అంతేకాక, గుర్తించబడిన విదేశీ వైద్య అర్హతలు కలిగిన మరియు ఆయా దేశాలలో సేవ చేసిన వ్యక్తులతో, రాష్ట్రంలోని సీనియరు రెసిడెంటు హోదాతో ఒక సంవత్సరం సేవ చేయాలనే షరతును అధిగమించవచ్చును. మరియు రాష్ట్రంలోని ప్రత్యేక నైపుణ్యంగల వారి సేవలను విస్తరింపజేయడం ద్వారా అర్హత గలిగిన పోస్టు గ్రాడ్యుయేటుల కొరతను కూడా తీర్చుకోవచ్చును.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ చట్టము, 1968ని తగురీతిగా సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయాన్ని అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

నారా చంద్రబాబు నాయుడు,

ముఖ్యమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసనపరిషత్ ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**నారా చంద్రబాబు నాయుడు,**
ముఖ్యమంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.